1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | నవంబర్ 11.2024 | www.navatelangana.com

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తమతో కలిసి చదువుకున్న గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పంగ శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తన పదవ తరగతి స్నేహితులు ఆదివారం గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీనివాస్ పిల్లలకు కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 75 వేల రూపాయల నగదును అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ తమ స్నేహితుడు శ్రీనివాస్ గుండెపోటుతో చనిపోవడం ఎంతో బాధాకరమని చిన్ననాటి నుంచి చదువుకున్నటువంటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని పలువురు స్నేహితులన్నారు ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి తమ వంతు సహాయంగా నగదు అందజేశామని అన్నారు. నగదు అందజేసిన వారిలో క్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, స్నేహితులు ఆరిఫ్, మధు, శివ, యుగంధర్ రెడ్డి, హిమాకర్, అంజి ఉన్నారు.

జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలను హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చలకుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత వెంకటరెడ్డి, బైకాని లక్ష్మయ్య యాదవ్, ఈర్ల రామకృష్ణ, ముద్దిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, కొట్టే గోవింద్ యాదవ్, సల్ల హనుమంత్ రెడ్డి, గోదల యాది రెడ్డి,పగడాల నాగరాజు, కోట నాగి రెడ్డి,తుమ్మలపల్లి రంగా రెడ్డి, ఉంగరాల శ్రీనివాస్, మాసిన సైది రెడ్డి, గగ్గనపల్లి సత్యనారాయణరెడ్డి, జాన రెడ్డి,నాగార్జున , రమేశ్ నాయక్, బండ శ్రీధర్ రెడ్డి, మాసిన కరుణాకర్ రెడ్డి, రవి, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.



బోనస్..భోగట్టా.. ?

- మిల్లులకే సన్న బియ్యం !
- కేంద్రాల్లో జరగని కొనుగోళ్లు
- అంతా తెలిసే ప్రభుత్వం 'బోనస్' ప్రకటన ?
- పేదలకు సన్న బియ్యం అందేనా !
- మహేంద్ర చింట్లు ధాన్యాన్ని కొనని మిల్లర్లు
- సిండికేట్‌గా ధర తగ్గింపు.. రోడ్లపై అన్నదాతలు
- అధికారుల ఆదేశాలు భేఖాతర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు పండించిన పంటకు బోనస్ ఇస్తామన్న ప్రభుత్వ దానికి అనుగుణంగానే సన్న బియ్యం ధాన్యానికి ఈ సీజన్లో రూ.500 బోనస్ ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకున్న రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పింది. దొడ్డు బియ్యం కొనుగోలు కేంద్రాలతో పాటు సన్నబియ్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. ఐకెపి, పీఏసీఎస్, ఎఫ్పిఒ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత గల ధాన్యాన్ని తీసుకువస్తే గ్రేడ్ వన్ ధాన్యానికి రూ.2,320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కల్పిస్తామని ప్రకటించారు. తేమశాతం 17 శాతానికి లోపు ఉండాలని, అంతకు మించి ఉండకూడదని నిబంధన పెట్టారు. పైగా పొట్టు తాలు మట్టి పెల్లలు లేకుండా ఉండాలని నిబంధనలో చేర్చారు. కానీ రైతులు బోనస్ విషయం పట్టించుకోకుండా ధాన్యాన్ని నేరుగా మిల్లులోనే విక్రయిస్తున్నారు. మద్దతు ధర కంటే తక్కువగా ధర వస్తున్నప్పటికీ మిల్లులోనే ధాన్యం అమ్ముకుంటున్నారు. సన్నరకం ధాన్యం ఆరబెట్టి ప్రభుత్వ నిబంధన ప్రకారం ధాన్యం విక్రయించుకునే వెసులుబాటు లేదన్న విషయం ప్రభుత్వానికి ముందే తెలిసినప్పటికీ కావాలనే బోనస్ ప్రకటించినట్లు తెలుస్తోంది. రైతులు ఎవరు కూడా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోలేరని కాబట్టి బోనస్ ఇచ్చే అవకాశం ఉండదని ముందే పసిగట్టి కొనుగోలు కేంద్రాలోనే అమ్మాలని నిబంధన పెట్టినట్టు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో బోనస్ 'భోగట్టా' అనే దానిపై చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం సన్న ధాన్యం కొనకపోతే జనవరి నుంచి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పేదలకు సన్న బియ్యం అందేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒకవేళ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వదలుచుకుంటే భవిష్యత్తులో మిల్లుల వద్దనే బియ్యం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి మరింత భారం పడే అవకాశం ఉంది.

మిల్లులకే సన్న బియ్యం..

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సన్నబియ్యం ఎక్కువగా సాగు చేశారు. పంట దిగుబడి ఎక్కువ రావడంతో పాటు తక్కువ కాలంలో పంట చేతికి వస్తుందనే ఉద్దేశంతో సన్న రకం దాన్యమైన జెఎస్ఆర్‌లో చిట్టిపొట్టి, 101, కావేరి, మహేంద్ర, పరిపూర్ణ, చేతన్ తోపాటు మరో 15 రకాలు, పూజాలో జినెక్స్, అంకుర్ పూజా, పద్మ పూజతో పాటు మరో 10 రకాల వరి వంగడాలు సాగు చేశారు. దీనితో పాటు దొడ్డు రకం అయిన 1010 ధాన్యాన్ని సాగు చేశారు. దొడ్డు రకం ధాన్యం కేవలం ప్రభుత్వం ఐకెపి, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. సన్న రకం పచ్చి ధాన్యంను మిల్లర్లు కొనుగోలు చేయడంతో రైతులందరూ మిల్లులకే ధాన్యాన్ని తరలిస్తున్నారు. గతంలో వ్యవసాయ కూలీల ద్వారా పంటల కోయగా కూలీల కొరత సమయం వృధా కాకుండా ఉండేందుకు మిషనరీ ద్వారా పంటలను కోస్తున్నారు. మిల్లులలో ఆధునిక టెక్నాలజీ మిషనరీ ఉండడం వల్ల 25 నుంచి 30శాతం తేమ ఉన్న ధాన్యాన్ని మిల్లర్లు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పైగా తాలు, పొట్టు మట్టి పెల్లల గురించి పట్టించుకోకపోవడం, ధాన్యాన్ని వెంటనే సెలూన్‌లో పోసే పరిస్థితి ఉండటంతో పంట కోసిన వెంటనే ధాన్యంను మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. దీనితో ధాన్యపు ట్రాక్టర్లు నేరుగా మిల్లులు వద్దకే వెళుతున్నాయి. ప్రతి రోజు ఉదయంపూట మిల్లుల వద్ద కిలోమీటర్ల మేర ధాన్యపు ట్రాక్టర్లు నిలిచిపోయి కనిపిస్తున్నాయి. ఇప్పటికే 30 శాతం ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. కానీ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు గింజ ధాన్యం కొనలేదు. మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినప్పటికీ ప్రధానంగా 17శాతం కారణంగా రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించేందుకు ఆసక్తి చూపించడం లేదని తెలుస్తున్నది. మద్దతు ధర రాకపోయినప్పటికీ మిల్లులలోనే ధాన్యం విక్రయిస్తున్నారు.

రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి

తెలంగాణ రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో 80 లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని, 30 లక్షల టన్నుల బియ్యం రేషన్ షాప్ ద్వారా పేదలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధాన్యం కొనుగోలు ప్రారంభించి నెలరోజులు అవుతున్న ఇప్పటివరకు కేవలం 18 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లాస్థాయిలో కలెక్టర్లకు ఆదేశించిన కొనుగోళ్లో పెరుగుదల కనిపించడం లేదు. జిల్లా అధికారులు ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్న ఫలితం ఉండటం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలో కలుపుకుని సుమారు 15.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 2,42,490 ఎకరాలలో సన్నాలు పంట సాగు చేయగా 5,81,975 మెట్రిల టన్నులు, సూర్యాపేట జిల్లాలో 3,41,650 ఎకరాల్లో సాగు చేయగా 8,15,960 మెట్రిక్ టన్నులు, యాదాద్రి జిల్లాలో 97,028 ఎకరాల్లో పంట సాగు చేయగా 1,74,650 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాలలో మాత్రం ఇప్పటివరకు గింజ ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు. ఇలా అయితే జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఎలా పంపిణీ చేస్తారనే అనుమానాలు కలుగుతున్నాయి. మిల్లర్ల నుంచి సన్న బియ్యం కొనుగోలు చేసి పేదలకు ఇస్తే ప్రభుత్వంపై మరింత భారం పడతుంది.

మహేంద్ర చింట్లు కొనని మిల్లర్లు.. ఆందోళనలో రైతులు

దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆశతో మహేంద్ర చింట్లు, 101 వరి వంగడాలను సాగు చేస్తున్న రైతులకు మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. ఆ రకం ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు ముందుకు రాకపోవడంతో ధాన్యం ఎక్కడ అమ్ముకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 70 వేల ఎకరాలకు పైగా ఈ రకం వరి వంగడాలను సాగు చేశారు. ఈ పంట 110 రోజుల్లో చేతికి రావడం దిగుబడి అధికంగా వస్తుందని ఆశతో రైతులకు సాగు చేశారు. కానీ ఈ రకం దాన్యం లో గింజ లావుగా ఉంటుందని, ఇది సన్న బియ్యం వెరైటీకి సరిపోదని కారణంతో మిల్లర్లు ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఈ రకం ధాన్యాన్ని ఎవరు కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఆందోళన చెందుతున్న రైతుల దృశ్య అధికారులు అనేకమార్లు మిల్లర్లతో సమావేశం జరిపి ఆ రకం ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్న పట్టించుకోవడం లేదు.

సన్నరకం ధాన్యం సాగు, దిగుబడి వివరాలు

జిల్లా	ఎకరాల్లో	దిగుబడి	కేంద్రాలు
నల్గొండ	2,42,490	5,81,975	80
సూర్యాపేట	3,41,650	8,15,960	133
యాదాద్రి	97,029	1,74,650	32

సిండికేట్‌గా మిలర్లు.. రోడ్లపై అన్నదాతలు

ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని ఆదివారం రైతులు ఆందోళనకు దిగారు. ఆదివారం పెద్ద ఎత్తున ధాన్యం రావడంతో మిల్లర్లు ధాన్యం కొనుగోలు నిలిపివేశారు. పైగా క్వింటాలకు రూ.150 నుంచి రూ.300 వరకు ధర తగ్గించడంతో మద్దతు ధర ఇవ్వాలని ఆందోళన చేశారు. మండలంలోని అవంతిపురం వద్ద వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం వద్ద రాస్తారోకో చేశారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ధర తగ్గిస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. గతంలో సన్న రకం ధాన్యానికి రూ.2,800 వరకు కొనుగోలు చేశారని ఇప్పుడు ఇదే రకం ధాన్యంకు రూ.2,150 నుండి 2,250 వరకు మాత్రమే ధర ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో క్వింటాలకు వంద నుంచి రూ.300 వరకు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. మద్దతు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గంటపాటు చేసిన రాస్తారోకో కారణంగా వాహనాల రాకపోకల నిలిచిపోయి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు జోక్యం చేసుకోని మద్దతుగా కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

వల్లభాపురం వాసికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన అబ్బగోని తిరుమలేష్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ. నర్సింగరావు పర్యవేక్షణలో జియాలజీ విభాగంలో ఖమ్మం, కరీంనగర్ జిల్లాలో గల గ్రానైట్ గనుల వల్ల ఉపయోగకర భూమి తరుగుదల, వాతారణంలో కలుగు మార్పుల అంచనాలపై పరిశోధనలు పూర్తి చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. తిరుమలేష్ ప్రాథమిక విద్య వల్లభాపురం గ్రామంలో, నకిరేకల్ లో హైస్కూల్ , ఇంటర్, నల్లగొండ ఎన్జీ కళాశాలలో డిగ్రీ చదివారు. తన పరిశోదనకు సహకరించినందుకు ప్రొఫెసర్ ఎ. నర్సింగరావుకు, తల్లి తండ్రులకు, తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

టీడీపీ కమిటీ సభ్యులు నర్సిరెడ్డిని కలిసిన యాతాకుల

నవతెలంగాణ-నకిరేకల్

టీడీపీ కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ భవనంలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి యాతాకుల అంజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



బేతు హనుమంతు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన బేతు హనుమంతు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మునిసిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి ఉన్నారు.



మద్దతు ధర రాకున్నా.. కొనకపోయినా ఫోన్ చేయండి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోతే.. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు భరోసా కల్పించారు. రైతులకు 24 గంటలు పాటు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భముగా తన ఫోన్ నెంబర్‌ను రైతులకు చెప్పారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణ పరిసరాలలో గల పలు రైస్ మిల్లుల వద్దకి వెళ్లి ధాన్యానికి రైస్ మిల్లుల వద్ద లభిస్తున్న ధర, విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానులతో మాట్లాడుతూ మద్దతు ధరకు ఒక్క రూపాయి కూడా తక్కువ కాకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. తక్కువ ధర ఇస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ధాన్యం తేమ శాతం లో గాని మద్దతు ధర విషయంలో గానీ ఎలాంటి సందేహాలు ఉన్న రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు, తనను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు. రైతులు ధాన్యం విక్రయించే విషయంలో తొందర పడొద్దని, మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయని పక్షంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు సన్న రకం ధాన్యం తీసుకొని వెళ్లి మద్దతు ధరతో పాటు కింటాకు రూ 500 రూపాయలు బోనస్ పొందాలన్నారు. ధాన్యం అమ్ముతున్నప్పుడు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను భయాందోళనకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

సర్వే గురించి ముందుగానే తెలియపర్చాలి

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా సర్వే చేయనున్న బ్లాక్ పరిధిలోని ప్రజలకు ఒకరోజు ముందుగానే తెలియపరచాలని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం నాడు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ప్రక్రియను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హిల్ కాలనీలో ఎనిమినేటర్లు సంబంధిత సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలను ఏ విధంగా సిబ్బంది సేకరిస్తున్నారు అనే విషయాన్ని స్థానికుల నుండి ,సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన ముఖ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించవలసిన 3,970 బ్లాకులలో సుమారు 5,09,000 ఇండ్లు ఉన్నాయని వాటిలో మొదటి రోజు అనగా శనివారం నిర్వహించిన సర్వేలో భాగంగా 25,324 ఇండ్లను సర్వే పూర్తి చేశారన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి డాక్యుమెంట్ ఏవి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని ఆధార్ కార్డు, ధరణి లాంటి ధ్రువపత్రాలు చూపిస్తే సరిపోతుందన్నారు. సర్వే చేపట్టబోయే బ్లాకులలో ఒక రోజు ముందుగానే సంబంధిత నివాసస్థులకు తెలియజేస్తే వారు అందుబాటులో ఉండి సర్వే చేస్తున్న సిబ్బందికి సహకరిస్తారని సూచించారు. వీరితోపాటు పెద్దవూర తాసిల్దార్ సరోజ పావని, నందికొండ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ రామదుర్గారెడ్డి, ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

20 ఏండ్లుగా ఇండ్లస్థలాల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం భూమిని కొనుగోలు చేసి పాలకులు పంచడం మరిచారని సీపీ(ఐ)ఎం మండల సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ చాందుపాషలు అన్నారు. ఆదివారం సీపీ(ఐ)ఎం మండల శాఖ ఆధ్వర్యంలో రాజవరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాల క్రితం ఇల్లు లేని నిరుపేదల కోసం రాజవరం గ్రామంలో సుమారు నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. ఆ ఇళ్ళ స్థలాల పంపిణీ కోసం ఇళ్ళులేని నిరుపేదలు ఎదురు చూడడం బాధాకరమన్నారు. ఇకనైనా పాలకులు నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, అలాగే రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోగ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య, కటకం బ్రహ్మయ్య బుర్రి మదు, కొండలు, బొడ్డు సోమయ్య పాల్గొన్నారు.

టీఆర్జీఎస్ ఆవిర్భావ సభకు తరలిన గిరిజన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభకు నాగార్జున సాగర్ నియోజకవర్గ గిరిజన సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన హక్కులకు, సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోనడం కోసం టిఆర్జిఎస్ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర శంకర్ నాయక్,మేరావత్ ముని నాయక్,రమావత్ నరేష్ నాయక్,పాల్తీ సురేష్,మేగావత్ భాస్కర్ నాయక్,రమావత్ లాలు నాయక్,రమేష్ నాయక్ రమావత్ తదితరులు ఉన్నారు.

వరి కోత యంత్రాలతో జాగ్రత్త

- పని సులువైనా.. వెన్నంటే ప్రమాదాలు
- రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

నవతెలంగాణ-పెదవూర



మండలంలోని అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది వానకాలంలో సాగు చేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోతలు గంటల్లోనే పూర్తి అవుతున్నాయి. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పంట కోసే సమయంలో రైతులు, యాజమానులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్రాల ద్వారా పని సులువుగా పూర్తవుతున్నాయి. పనులు చేసే సమయంలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నాయి. పంట కోసే సమయంలో పొలాల్లో విద్యుత్ లైన్లు ఉంటాయి. హార్వెస్టర్లకు ఆ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ట్రాక్టర్లలో ధాన్యం తీసుకెళ్లే సమయలో, గడ్డి కట్టలు తరలించేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. అజాగ్రత్తగా ఉంటే వాహనాలతో పాటు ప్రాణాలకు ప్రమాదం తప్పదని అధికారులు సూచిస్తున్నారు.

యాజమానులు, డ్రైవర్లూ జర భద్రం

యాజమానులు హార్వెస్టర్ నడిపే డ్రైవర్, సహయకుడిపై మొత్తం భారం వేసి ఉండవద్దు. కోతకు పొలంలోకి వెళ్లేటప్పుడు ఇరువైపులా దారి సక్రమంగా ఉందా లేదా అనేది చూసుకోవాలి. పొలాల్లో చేతికందే ఎత్తులో చాలా చోట్ల విద్యుత్ తీగలు ఉంటాయి. ముందుగానే గమనించి జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ స్తంభాలకు దూరం నుంచి హార్వెస్టర్‌ను నడపాలి. పొలంలో విద్యుత్ తీగలు ఉంటే ముందుగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి కోత పూర్తయ్యే వరకు సరఫరా నిలిపి వేయించాలి.

రైతులు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలి..

ప్రమాదాలు జరగకుండా వరి కోత మిషన్‌కి దాదాపు మీటరు దూరంగా ఉండి ఆ వరి దుబ్బులను ఆ మిషన్‌లో వేయాలి.వరి కోత మిషన్ నడుస్తున్నప్పుడు దూరంగా ఉండాలి. దాని నుంచి వచ్చే గడ్డి వేగంతో వస్తుంది. వరి కోత మిషన్ ఎత్తులో ఉండడం ద్వారా దాని చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలు చూడడం కష్టంగా ఉంటుంది. హార్వెస్టర్ నడిచే పరిసర ప్రాంతాలకు దూరంగా ఉండడం ఉత్తమం. ప్రమాదాలకు గురి కాకుండా ఉంటుంది. ప్రస్తుత కాలంలో కూలీల కొరతతో రైతులు యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు.రైతులకు కొన్ని గంటల్లోని ధాన్యం చేతికి వస్తుంది. యంత్రాలతో ఎంత సమయం ఆదా అవుతుందో,ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలకు చోటు ఇచ్చిన వాళ్ళు అవుతారు.కొన్ని చొట్ల భూమి తడిగా ఉండడంతో పొలం కోసే సమయంలో వరి కోత యంత్రాలు దిగబడే అవకాశం ఉంటుంది.కాబాటి చేతులతో కూలీల సహయంలో ఆ వరి పంటను కోపి కుప్పగా వేస్తారు.చేతులతో వరి పంట దుబ్బులు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండి అందులో వేయాలి.లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి: ఏవో సందీప్ రెడ్డి(పెద్దవూర)

వరి కోత యంత్రాల యాజమానులు విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. వరి పంట పోలలలో విద్యుత్ తీగలు ఉంటాయి కాబట్టి, వరి కోత యంత్రాలు ఎత్తుగా ఉండడంతో వరి కోసే సమయంలో విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది, దీంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాగే ట్రాక్టర్‌లో వరి ధాన్యం తీసుకవెళ్ళటుప్పుడు, వరి గడ్డి కట్టలు తీసువెళ్ళటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. పంట పోలలలో పని చేస్తున్నప్పుడు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏలాంటి అనుమానలు ఉన్నా విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటానే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తాం.



కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని అన్ని గ్రామాల్లో గత రెండు రోజులుగా సమగ్ర కటుంబ సర్వే కొనసాగుతోంది. ఇంతకు ముందే ఇంటింటికి ఇంటనెంబర్‌తో స్టిక్కర్లనుప్రతి గ్రామ పంచాయితీలో వేశారు. 56 ప్రధానమైన ప్రశ్నలతో పాటు 19 అనుసంధాన ప్రశ్నలతో మొత్తం 75 ప్రశ్నలతో సర్వే ముమ్మరంగా జరగబోతోంది. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతీ కుటుంబానికి ఇళ్లను, కుటుంబ యజమానిని ఇంటి నెంబర్లతో పాటు స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తయింది. 200 మందిని ఎన్యుమరేటర్లను ఈ మేరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రంగంలోకి దింపారు. సామాజిక అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా తెలంగాణలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, కుటుంబాల స్థితిగతులు ఏంటి, ఏ కులానికి సంబంధించిన వారు ఎంతమంది ఉన్నారు.. ఇటువంటి పూర్తి స్థాయి లెక్కలతో సమగ్ర కుటుంబ సర్వేను చేపడుతున్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి



తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని మాల్‌లో నిర్వహించిన అమరవీరుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి అమరవీలయ్యారని అమరవీరుల ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఎక్కడ అమలు చేయడం లేదని వారన్నారు. రైతులు, రైతాంగాన్ని, బహుజన వర్గాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు అన్నారు. అనంతరం మాల్. వీటి నగర్ ఎస్ వి. ఆర్ గార్డెన్స్ లో యాచారపు నరసింహ యాదమ్మ, గార్ల రెండో కుమారుడు యాచారపు రవి, స్పందన గౌడ్ వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మికుల గౌడ సంఘం నాయకులు గౌని రవి గౌడ్, మాల మానాడు చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య, వికలాంగుల జిల్లా నాయకులు జెల్లా నరసింహ గౌడ్, సింగర్ కూన యాదయ్య, కుర్మేటి డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పూర్తి సమాచారం ఇవ్వాలి



- కమిషనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేకు పట్టణ ప్రజలు సహకరించి ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక 39వ వార్డులో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. 39వ వార్డు కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి శ్రీనివాస్ తమ వార్డ్‌లో జరుగుతున్న సర్వేను ఇంటింటికి తిరిగి కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. గృహయజమానులు తప్పని సరిగా తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, వ్యవసాయ భూమి వున్న వారు ధరణి పాస్ పుస్తకములు దగ్గర పెట్టుకొని సర్వేలో ఎంట్రీ చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీలింగ్ అస్సిటెంట్ గోపారపు రాజు, ఎన్యుమరేటర్లు, మాజీ కౌన్సిలర్ శ్రీను పాల్గొన్నారు.

ప్రతిభతో ఉద్యోగ అవకాశాలు



- జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడ టౌన్

విద్యార్థులు కష్టపడి చదివి ప్రతిభ చూపితే తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ గ్రంథాలయంలో చదువుకుంటూ ఉద్యోగాలు సాధించిన పలువురిని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మెరుగైన సమాజం నిర్మాణ కోసం తమ వంతు కృషి చేయడంతో పాటు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను చేరదీసి వారికి అండగా నిలవాలి అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు నిరుత్సాహానికి గురికాకుండా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, పిల్లుట్ల శ్రీనివాస్,షేక్ రహీం, లలితా దేవి, మంగమ్మరమేష్, నాగమ్మ, పట్నీ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కలుషితమైన రాజకీయ పార్టీలు రాజ్యమేలుతున్నాయి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

దేశంలో కలుషితమైన రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలకు అనేక మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వస్తు రాజ్యమేలుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్‌లోని అమరవీరుల భవనంలో జరిగిన పార్టీ పట్టణ 19వ మహసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర పాలకులు విష సంస్కృతి, మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశ సంపదను బడాకార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ నియంత పాలన సాగిస్తున్నాయన్నారు. కమ్యూనిస్టు పార్టీగా మనం పాలకులను ప్రక్షాళన చేయాలని ఆ దిశగా ప్రజా ఉద్యమాలను తీసుకొని నిత్యం ప్రజా వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు కమ్యూనిజం, మార్క్సిజం వైపు చూస్తున్నాయన్నారు. ఎర్రజెండా రాజ్యాలలో పేదలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. సామ్రాజ వాద దేశాలు యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాయని రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-



పాలస్తీనా వంటి దేశాల మధ్య విభేదాలు రెచ్చగొట్టి యుద్ధాలు చేయిస్తూ అమెరికా లాంటి పెట్టుబడి దారి దేశాలు ప్రయోజనాలు పొందుతున్నాయన్నారు. దేశంలో మోడీ 11 ఏళ్ళ పాలనలో పేదలకు అప్పుల మీద అప్పులు వేస్తున్నారని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాక ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని. అమలు చేసే వరకు సీపీఐ(ఎం) ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తుందన్నారు. శాఖ, పట్టణ, మండల మహాసభలు పూర్తి కావచ్చాయని ఈనెల 29న సూర్యాపేటలో పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ బహిరంగ సభకు వేలాదిగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులుపల్లె వెంకట్ రెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్ ,దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి, శీలం శ్రీను, తుమ్మ కోమ్ము యోన, నర్సింగ్ లింగమ్మ, చిన్నం వీరమల్లు , జక్కుల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శు లు పోసనబోయిన హుస్సేన్, మాలత్ బాబల్ను నాయక్, కందుల సుందర్ మురళి, ప్రజా ప్రతినిధులు ఇందిరాల త్రివేణి, ఇందిరాల లక్ష్మి, నాయకులు పాశం వెంకట నారాయణ, పిట్టల నాగేశ్వరరావు, రేపాక వెంకన్న, అభిమల్ల జనార్ధన్ రావు, పట్టణ కమిటీ సభ్యులువీరయ్య , వెంకన్న ,ఎల్క సోమయ్య గౌడ్, చింతకాయల పర్వతాలు, నక్కన పోయిన సాంబయ్య, పాశం వీరబాబు, మీసాల వీరబాబు, జంగాల పుల్లయ్య, ఎస్ కే జానీ మియా, గుండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఎస్‌కే.యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



సీపీఐ(ఎం) గరిడేపల్లి మండల కార్యదర్శిగా మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్.కె యాకూబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య బొల్లిపల్లి శ్రీనివాస్ యానాల సోమయ్య దోసపాటి బిక్షం బోయిళ్ల అర్జున్ అంబటి బిక్షం ఎస్ కే వలి మీసాల మట్టయ్య పఠాన్ మై బెల్లి రావిరాల శ్రీనివాస్ మండవ సైదులు నందిపాటి మట్టయ్య వేమగాని వెంకటేశ్వర్లు యానాల సుశీల జుట్టుకొండ కలమ్మ దోసపాటి సుధాకర్‌లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజా పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

'సీపీఐ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించాలి'

నవతెలంగాణ-చిలుకూరు



సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరం సందర్భంగా గ్రామస్థాయి నుండి పార్టీ దిమ్మెలకు పార్టీ భవనాలకు కమ్యూనిస్టు పార్టీ జెండాలను ఎగర వెయ్యాలన్నారు. పార్టీ సభ్యత్వాలను చేర్పించాలని సూచించారు. డిసెంబర్ నెల చివరి వారంలో నల్లగొండలో జరిగే కమ్యూనిస్టు పార్టీ 100వ వేడుకలకు చిలుకూరు మండలం నుండి భారీగా మందిని తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల సిపిఐ కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు దొడ్డ వెంకటయ్య రెమిడియాల రాజు, చేపూరి కొండలు ఎస్. కె సాహె బలి సాతులూరి అలివేలు రెమిడీయాల జయసుధ దొడ్డ నాగేశ్వరరావు కస్తూరి సత్యం రామిశెట్టి కోటయ్య తాళ్లూరి రామారావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



- మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మఠంపల్లి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెంది, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపాలెంకు చెందిన సంగు శ్రీనివాసరావు(30) మహిళతో కలిసి బైక్‌పై వస్తుండగా.. పెదవీడుకు చెందిన షేక్ మస్తాన్(36) బైక్‌పై వస్తూ ఉండగా ఇరువురి మోటార్ సైకిల్లు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మహిళకు తీవ్ర గాయాలు కాగా హుజూర్నగర్ హాస్పిటల్ తరలించమన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తేమశాతం గుర్తింపులో అలసత్యం వహిస్తే మిల్లర్ల నుంచి సమస్యలు ఎదురవుతాయని ఆయన వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని సూచించారు. ధాన్యం తేమశాతం 17 శాతం లోపు ఉండే విధంగా రైతులు ఆరబెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ ధరావతు లాలునాయక్, ఆర్ఐ రంజిత్ రెడ్డి, కార్యదర్శి అఖిల్ కుమార్, ఐకెపి కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.



18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంలో ఆదివారం ఓటు నమోదును పరిశీలించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ బూత్ 136, 137ను సందర్శించి బూత్ స్థాయి అధికారికి కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారి గురించి ఓటరు జాబితాలో అభ్యంతరాల, సవరణల గురించి అలాగే పోలింగ్ స్టేషన్ యొక్క ఓటర్ జాబితా నిర్వహణ గురించి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. బూతు స్థాయి అధికారి వద్ద ఉన్న రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ ధరావత్ లాలునాయక్, ఆర్ఐ రంజిత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ వజ్రమ్మ, పంచాయితీ కార్యదర్శి అఖిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-సూర్యాపేట



తుంగతుర్తి మండలం పసునూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ హరీష్ హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో మృతుని కుటుంబానికి అతని బ్యాచ్ మేట్స్ అయిన 2012 కానిస్టేబుల్స్ మిత్రులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.2,55,500ల చెక్‌ను అందజేశారు. ఆదివారం స్థానిక వారి నివాసంలో బ్యాచ్ మెంట్స్ కలిసి చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, అభిషేక్, శ్రీను, అమృత్, జనార్ధన్, సతీష్, అశోక్, బాపనయ్య, నారాయణరెడ్డి, ప్రవీణ్, రషీద్ ఉన్నారు.

కాళోజి ప్రతిభా పురస్కారానికి ఎంపిక



నవతెలంగాణ-మోతె

కాళోజి ప్రతిభ పురస్కారానికి మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కవి ఉపాధ్యాయుడు చిట్యాల ఉపేందర్ నిన్న హైదరాబాదులోని రవీంద్ర భారతి కళాక్షేత్రంలో నిర్వహించిన స్మారక జాతీయస్థాయి శతాధిక సమ్మేళనంలో పాల్గొని ఆయన ఆలపించిన అరణ్య రోదన గేయం పలువురు ప్రశంసలను అందుకున్నారు ఈ సందర్భంగా టెలివిజన్ ఫెడరేషన్ స్థాపకు అధ్యక్షులు నాగ బాల సురేష్ కుమార్ భారత కల్చరల్ అకాడమీ ప్రధాన కార్యదర్శి మడిపల్లి దక్షిణమూర్తి తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కర్ర నరేందర్ రెడ్డి సినీ గే రచయితల సంగం సాధనాల వెంకటస్వామి రాంబాబుల చేతుల మీదుగా శాలువా మెమోటో సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్ సన్మానించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంచాలకులు కృష్ణ సినీ దర్శకుడు ప్రభాకర్ జై ని చక్రధర్ నాగరాజు చిత్తరంజన్ కవులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కోదాదరూరల్



మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు పత్తిపాక కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో మొదటిరోజు ఘనంగా ఆదివారం నిర్వహించారు. నేడు ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఒకరోజు ముందుగానే వేడుకలు నిర్వహించారు.వేద పండితులు వంగిపురం పవన్ కుమార్ ఆచార్యులు బృందంచే స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రామాయణ మన్యసూక్త హెూమములు,మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు వైభవంగా జరిపారు. సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామివారిని అరటి పండ్లతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం స్వామి వారి మూల నక్షత్రం సందర్భంగా సోమవారం పాలు, పంచామృత ద్రవ్యాలతో భారీగా అభిషేకాలు మహ అన్నదాన కార్యక్రమం నేడు నిర్వహిస్తారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలనీ దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.

టీపీటీఎఫ్ ఉపాధ్యాయ మండల శాఖ ఎన్నిక

నవతెలంగాణ-అర్వపల్లి

టీపీటీఎఫ్ మండల ఉపాధ్యాయ శాఖ కమిటీని సంఘం సమావేశం అనంతరం శాఖకు చెందిన. ఎన్నికల పరిశీలకులుగా పగిళ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారిగా చిప్పలపల్లి రవిలు ఆధ్వర్యంలో నూతన శాఖను ఎన్నుకున్నారు. మండల శాఖ గౌరవ్ అధ్యక్షులుగా దబ్బేటి యాదగిరి, అధ్యక్షులుగా పూసపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దారం నాగరాజు, ఉపాధ్యక్షులుగా వడ్లకొండ యాదగిరి, సహాయ కార్యదర్శిగా రాజుల బిక్షం మహిళా కార్యదర్శిగా కుంభం రేణుకా, కోశాధికారిగా కుంతీపురం వరదాచార్యులు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా చిత్తలూరి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేయుచున్న ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు కల్పించాలని, బాకాయపడ్డ 4 డిఎలను వెంటనే ప్రకటించాలని, పిఆర్‌సి ని 50శాతం ఫిట్‌మెంట్‌తో ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాలనపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి మూసీ ప్రక్షాళన కంటే ముందు తన నోటిని ప్రక్షాళన చేసుకోవాలని, పాలనపై దృష్టిపెట్టాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. పోరాడి తెలంగాణ తీసుకువచ్చిన కెసిఆర్‌ను తన నోటికి ఇష్టం వచ్చినటువటి రీతిగా మాట్లాడి తిట్టడం సరైన విధానం కాదన్నారు. తన తండ్రి వయసున్న కెసిఆర్ పట్ల మర్యాదగా మాట్లాడటం నేర్చుకోవాలి అన్నారు. రాజకీయాలలో ఎవరు శాశ్వతంగా ఉండరని పార్టీలు నాయకులు పదవులువస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి పరిపాలనలో ఉన్నటువంటి వ్యక్తులు తమ హుందాతనాన్ని విలువను గొప్పతనాన్ని పెంచుకొని వ్యవహరించాలన్నారు తెలంగాణ రావడానికి మూల పురుషుడు కేసీఆర్ అన్నారు ఆయన చేసిన పోరాటం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకలిగాడన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ ను తిట్టడం మానుకొని ఇచ్చిన హామీలు పరిపాలనపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

త్వరలో జరగబోయే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన పిఆర్‌టియు టిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మొదటి నుండి పిఆర్‌టియు టిఎస్‌కు అవగాహన ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానంతో పాటు 317 జీవోతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్రంలోనే అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఏకం చేసి తమ హక్కుల సాధన కోసం తాను ముందుండి పోరాటం చేస్తానన్నారు. సంఘం రాష్ట్ర శాఖ తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించం పట్ల ఆయన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో 22 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన చరిత్ర ఒక్క పిఆర్టియు టీఎస్ సంఘానికి దక్కిందన్నారు. ఉపాధ్యాయులు సమస్యలతో పాటూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులందరూ సంఘటితంగా ఏర్పడి ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ యాదాద్రి జిల్లాల అధ్యక్షులు డి.వి. ఫణి కుమార్, కుంట్ల అమరేందర్ రెడ్డి,నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షం గౌడ్, జిల్లా శాఖ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొలికొండ కోటయ్య,కృపాకర్ రెడ్డి,జ్యోతుల చంద్రశేఖర్, పప్పుల వీరబాబు,చింతరెడ్డి రామలింగారెడ్డి, ధర్మారపు వెంకటయ్య జిల్లా ఎన్నికల ఇన్చార్జిలు కందుకూరి శివశంకర్, సాదే లక్ష్మీనారాయణ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాటి సుధీర్ రెడ్డి, పోతరాజు చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ రాష్ట్ర, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాపర్తి మహేష్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సీనియర్ పాత్రికేయులు సూర్యాపేట రూరల్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రాపర్తి మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట రూరల్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహేష్ కుమార్‌ని సత్కరించారు. జర్నలిస్టుగా 2008 అరంగ్రేటం చేసి నాటినుండి నేటి వరకు సూర్యాపేట జిల్లా మండల కేంద్రాలకు సైతం తన సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునపు రామాచారి,మానక సైదులు, చింత సతీష్, కుమ్మరి కుంట్ల నాగరాజు, మున్నా పాల్గొన్నారు.

విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సదిశ ఫౌండేషన్ డైరెక్టర్, తెలంగాణ గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల కోటేశ్వరరావు, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ కందిబండ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సదిశ గణిత ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సదిశ ఫౌండేషన్ సొంత ఖర్చులతో విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఐఐటి కోర్సులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ ప్రతిభ పోటీ పరీక్షలో సుమారుగా 800 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వీరిలో 675 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్ధన్, డిసిబి సెక్రెటరీ తుంగతుర్తి కళారాణి, సూర్యాపేట మండల విద్యాధికారి శ్రీనివాస గౌడ్ ,శ్లోక అకాడమీ చైర్మన్ మారం వెంకట్ రెడ్డి , తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు ఎం ,అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా వెంకటేశ్వర్లు, ట్రెజరర్ మంచాల శ్యామ్ పాల్గొన్నారు.

రేపు అగ్నిగుండ మహాపడిపూజ

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో రేపు (12న) అయ్యప్ప స్వాములకు అగ్నిగుండ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ సంపేట రవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొమరబండ గ్రామంలోని హైస్కూల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు అయ్యప్ప స్వామి ఊరేగింపు జరుగును అని తెలిపారు. అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

బీసీ కులగణనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం బీసీ కులగణన సర్వేను విజయవంతం చేయాలని ఆపార్టీ మండలఅధ్యక్షులు ఎల్సొజు నరేష్ అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణనను విజయవంతం చేయాలని సర్వేకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సర్వే అధికారులతో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ సర్వే ఫలితాలను రాహుల్ గాంధీ బీసీలకు చేస్తున్నటువంటి మద్దతును సవివరంగా వివరించాలని సూచన చేయడం జరిగింది. వారి సూచనలు కనుగుణంగా ఈరోజు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ కుల గణన సర్వేలో పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు క్లయిమ్‌లకు ఆన్‌లైన్ సర్వీసును ప్రారంభించాలి


- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్

నవతెలంగాణ-గరిడేపల్లి



నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు కార్మికులకు అందకుండా చేస్తోందని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదని, మొండిగా వ్యవహరించిన ఏ ప్రభుత్వం, పాలన కొనసాగించినట్లు చరిత్రలో లేదని, కార్మిక ఆగ్రహానికి గురి కావద్దని పోరాటాలు కొత్త కాదని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పడానికి కార్మికులు సిద్ధంగా ఉంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డ్ క్లైయిమ్ లను గత రెండు నెలలుగా మీ సేవ కేంద్రాల్లో ఆన్లైన్ సర్వీసులు మూసివేయడం జరిగిందని తద్వారా కార్మికులు నష్టపోతున్నారని తక్షణమే క్లైములను కార్మికులకు అందేలా చర్యలు చేపట్టాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు, వెలిదండ గ్రామ అధ్యక్షులు చామకూరి గోపీచంద్ ప్రధాన కార్యదర్శి పోతబత్తిని బాజీ గండు స్వామి ఉదయ్ చిట్టిబాబ లక్ష్మయ్య వీరస్వామి వెంకన్న నారాయణ సాంబయ్య వెంకటేశ్వర్లు ప్రశాంత్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

స్నేహభావానికి ప్రతీక కార్తీకమాస వనభోజనాలు



- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్

స్నేహభావాలకు, ఆధ్యాత్మికతకు ఐక్యతకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ద్వారకుంట ఇండస్ట్రీస్ ఏరియా సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో ఏర్పాటు చేసిన కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కార్తీక వనభోజన మహెూత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహెూత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా రంగాల్లో కాకతీయ కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాట్లాడుతూ పూర్వం నుండి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహెూత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నామని ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అభినందనీయమన్నారు. కాగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు అధ్యక్షతన జరుగుతున్న ఈ కాకతీయ కమ్మ వనభోజనాలకు కోదాడ, మేళ్లచెరువు పరిసర గ్రామాల కమ్మ కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ను కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు.

డాక్టర్ ప్రభాకర్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్నికైన డాక్టర్ ప్రభాకర్‌కు మండలకేంద్రంలో ఆదివారం అర్పిత నర్సింగ్ హోమ్ వద్ద డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ మాట్లాడుతూ వైద్య వృత్తిని లాభాపేక్ష లేకుండా, సమాజానికి సేవచేయాలనే లక్ష్యంతో 30 ఏండ్లుగా డాక్టర్ ప్రభాకర్, ఈ ప్రాంతప్రజలకు సేవలు చేస్తున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బోనగిరిగణేష్, నాయకులు మాదాని నవీన్,ప్రసాద్, ప్రశాంత్ పాల్గొన్నారు.



వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణపరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన కీ.శే. బట్టపోతు రాములు 71వ జయంతిని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి మాజీ ఎంపీటీసీ బట్టపోతు కరుణ ఏర్పాటుచేసిన వాకర్ స్టాండ్స్, చేతి కర్రలు, బ్లాంకెట్స్‌ను మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పంపిణీచేశారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, ఆలె నాగరాజు, కుమారులు బట్టపోతు విజయ్ కుమార్, విక్రమ్‌కుమార్, వరుణ్ కుమార్, నాయకులు అంతటి బాలరాజుగౌడ్, పోలోజు అనిల్‌చారి, ఎమ్.డి.ఖయ్యుమ్, ఎర్రం శ్రీనివాస్, కేతరాజు అచ్చయ్య, చామకూర రాజయ్య, కొయ్యడ స్వామి, కిశోర్, అశోక్, నవీన్ పాల్గొన్నారు.



రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతాం

- సన్నధాన్యానికి బోనస్ ఇచ్చే తీరుతాం
- ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత ప్రతిపక్షాలకు లేదు
- వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

దళారులకు ధ్యానం అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రంలోనే వరిధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం బొమ్మలరామారం మండలం మర్యాల, పిల్లిగుండ్లతండా, చౌదర్‌పల్లి,రామలింగపల్లి, జలాల్‌పూర్ ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసామని, పాసు బుక్కు, ఆధార్ కార్డు తప్పొప్పులు ఉన్నాయి.సరిచేసి అవి కూడా రుణమాఫీ బ్యాంకు అధికారులు త్వరలోనే పూర్తి చేస్తారని తెలిపారు.రైతులను ఆదుకోవాలని దృష్టిలో ఉంచుకొని మొదట్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు.ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మాట ఇచ్చిన ప్రకారం ఒక్కొక్కటి అన్ని నెరవేరుస్తున్నామన్నారు.ప్రభుత్వం రైతుల కోసం అనేక కృషి చేస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్‌విండో చైర్మెన్ గుదె బాలనర్సయ్య, పార్టీ మండల మల్లేశ్,మార్కెట్ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్,డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్, శ్రీనునాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు మొకు మధుసూదన్‌రెడ్డి,మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, రామిడి రాంరెడ్డి,మహిళా అధ్యక్షురాలు ధీరావత్ సునీత, పావని, కళ,నాయకులు చీర సత్యనారాయణ,కుకుట్ల ఈశ్వర్,ఎనగండ్ల వీరేశం, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి శ్రీహరి, నందు, శ్రీను,రాజిరెడ్డి, శ్రీరాములనాయక్, చక్రి, గోపికృష్ణ, ఐలేష్ పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్రకుటుంబ సర్వే నేపథ్యంలో తేది.11.11.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేశామన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో ప్రజలు, సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేశామన్నారు.

జాతీయస్థాయి చెస్‌పోటీలకు ఎంపికైన మునిపంపుల ఆధిత్య

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన ఆకుల వీరేష్ కుమారుడు ఆకుల ఆదిత్య స్కూల్‌గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ (ఎస్‌జి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యాడు.ఈనెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకేంద్రంలో జరిగిన



రాష్ట్రస్థాయి పోటీల్లో ఆధిత్య మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు.మధ్యప్రదేశ్ నర్మదాపురంలో ఈనెల 17 నుంచి 21 వరకు జరగనున్న జాతీయ స్థాయి చెస్‌పోటీల్లో పోటీ పడనున్నారు.ఆధిత్యగతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులు అందుకున్నారు.ఆధిత్య బొమ్మలరామారం మండలకేంద్రంలోని టీఎస్‌మోడల్‌స్కూల్‌లో 9వ తరగతి చదువుతూ క్రీడలపై దృష్టి సారించారు.ఆధిత్య జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక కావడం పట్ల మునిపంపుల గ్రామస్తులు, తోటి విద్యార్థులు, స్నేహితులు కుటుంబసభ్యులు హర్ష వ్యక్తం వ్యక్తం చేశారు.

కుటుంబ సర్వేలో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వం కుటుంబ సర్వేలో వికలాంగులను విస్మరించిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ఆరోపించారు.ఆ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు స్వరూపంగ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబసర్వే పత్రంలో వికలాంగుల వైకల్యరకాన్ని తెలియజేసే గడియ లేకుండా సర్వే పత్రాన్ని ముద్రించడం వల్ల వికలాంగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియవస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఈనెల 8వ తేదీన మూసీ పునర్జీవ పాదయాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలంలోని సంగెం వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బుల్డోజర్లతో తొక్కిస్తామని హింసను ప్రేరేపించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందున నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,రాష్ట్ర రోడ్డుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆదివారం భీమలింగం వద్ద గల శివలింగానికి అభిషేకం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి,మొగుళ్ల శ్రీనివాస్, కోఆర్డినేటర్.పడమటి మమతా నరేందర్‌రెడ్డి, పలుసం రమేష్, వల్లమల్ల కృష్ణ,డేగల పాండు, మద్దెల మంజుల, ఎడ్ల నిరంజన్‌రెడ్డి, మద్దెల సందీప్, ఎండిఅఫ్రోజ్, కళ్లెంమారయ్య,కాశమల్ల శేఖర్, దొంతరపోయిన నరేష్, ఈతపనరసింహ, పోలేపాక సత్యనారాయణ, బలుకూరి నరేష్ రెడ్డి,మొగులయ్య,శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పదో జోనల్‌స్థాయి క్రీడామేళాకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పదవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాజాపేట గురుకుల పాఠశాల/కళాశాల నందు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైందని జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యారాణి, డీసీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు..ఈ పోటీల్లో ఐదవ జోన్‌లో జనగాం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి నాలుగు జిల్లాలకు సంబంధించి 13



పాఠశాలలోని ఎంపికైన 1105 మంది క్రీడాకారులు,అథ్లెటిక్స్‌తో పాటు తొమ్మిది విభాగాలలో అనగా కబడ్డీ,వాలీబాల్,ఫుట్‌బాల్,బాల్‌బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, ఖోఖో, టెన్నికైట్,క్యారమ్స్,చెస్‌కీడలు నిర్వహింప బడుతాయని నిర్వాహకులు చెప్పారు.ఈ క్రీడలకు సంబంధించి వివిధకమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పీడీ వెంకటేశ్వర్లు,వైస్‌ప్రిన్సిపాల్ బి.రాజు తెలిపారు.

వడ్ల కొనుగోలుకేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా సహకార అధికారి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను యాదాద్రిభువనగిరి జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీధర్,పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భ ంగా జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ తేటగా వడ్లను ఎండబెట్టి తాలుబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలుకేంద్రాలలో వసతుల గురించి ఆరా తీశారు. ఎప్పటికప్పుడు కాంట అయిపోయిన వడ్లను ఆయా రైస్‌మిల్లులకు వెంటనే తరలించాలని చెప్పారు.సన్నవడ్లకు వేరుగా రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.రమేష్ పాల్గొన్నారు.



12న చౌటుప్పల్‌లో ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా శిబిరాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 12వ తేదీన చౌటుప్పల్‌లో జరిగే ఏఐటీయూసీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణాశిబిరాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోరేటిరాములు కార్మికులకు పిలుపునిచ్చారు.ఆలేరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తరగతులు విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, కల్లపల్లి మహేందర్, పి.శ్రీనివాస్, రవి, స్వామి, శ్రీను, ఉప్పలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్స్ నెలకు రూ.1500తో ఎలా బతుకగలరు?

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వ తహసీల్దార్ , ఆర్డీవో కార్యాలయాలలో గత 30 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు నెలకు 1500 రూపాయలతో ఎలా బతకగలరని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం, సుందరయ్య భవన్, భువనగిరి లో ప్రభుత్వ తహసీల్దార్ ఆర్డీవో కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కౌసల్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీపర్స్‌కి ఇచ్చేది తక్కువ వేతనం అయినా ఆరునెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారసత్వంగా తల్లి దండ్రులు చేసిన పనిని వారు ,వారి పిల్లలు 30 ఏండ్ల నుండి పనిచేస్తూనే ఉన్నా వారికి కనీసవేతనం వెయ్యి రూపాయల నుండి రూ.1500 మాత్రమే ఇస్తూ ఆరు నెలలుగా పెండింగ్ లో పెట్టారని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలు వారి సర్వీస్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం



కనీసవేతనం కనీసం రూ.18 వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాల స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, జిల్లా నాయకులు లక్ష్మి, చంద్రకళ, పారిజాత,మాధవి,వసంత, బాలమణి, నర్సమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదివారం స్వామి వారి క్షేత్రంలో భక్తుల కోలాహలం నెలకొన్నది.ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటడాయి. కార్తీక మాసం, ఆదివారం సెలవు కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు



పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట, శివాలయం, శ్రీవారి మెట్ల మార్గం భక్తులతో సందడిగా మారాయి. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 6 బ్యాచ్ లలో నిర్వహించుకోవడానికి ఈఓ భాస్కరరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు.

నర్సింహాస్వామి సేవలో మాజీ రాష్ట్రపతి సతీమణి

ముప్పారపు ఉష భర్త ఎం.వెంకయ్యనాయుడు మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.వారికి గుట్ట కార్యనిర్వహణధికారి భాస్కర్‌రావుదర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు గావించి అనంతరం శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.

యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-వలిగొండ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో యూత్ డిక్లరేషన్ ఐదు అంశాల మీద ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను యూత్ డిక్లరేషన్‌లోని అంశాలను అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. ఆదివారం వలిగొండ పట్టణంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులంతా ఎన్నో ఆశలతోటి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడంలో సర్వ ప్రయత్నాలు చేసి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ప్రియాంకగాంధీని ముఖ్య అతిథిగా పిలిచి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.కానీ నేటికీ ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటీ అమలు జరిగిన దాఖలాలు కనిపించడం లేదన్నారు.వెంటనే ప్రభుత్వం చిత్తశుద్ధితో యూత్ డిక్లరేషన్‌లోని అంశాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో భవిష్యత్తు యువజన ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం కోసం పాలక ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు రూపకల్పన చేశారన్నారు.ఈ మహాసభల్లో నాయకులు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు మాటూరు బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగిస్వామి, తుర్కపల్లి సురేందర్, డీవైఎఫ్ఐ నాయకులు నాగటి ఉపేందర్, పల్లె మధుకృష్ణ, కవిడే సురేష్, ఎండి ఖయ్యూం, ఉప్పలపల్లి బాలకృష్ణ, దయ్యాల మల్లేష్, చెన్నరాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, ధ్యాసబోయిన యాదగిరి, రత్నం శ్రీకాంత్,మెట్టు శ్రవణ్,బోనగిరి గణేష్, వడ్డేమాను విప్లవ్, సుర్వి కిరణ్, దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు.



అండర్-19 వాలీబాల్‌పోటీలలో మల్లాపురం వాసి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్టలో ఆదివారం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న మల్లాపురం గ్రామానికి చెందిన పుర్మ సంపత్ త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న అండర్ 19 వాలీబాల్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో జరిగిన సెలక్షన్స్‌లో కళాశాల నుండి పాల్గొన్న వాలీబాల్ జట్టు నుండి పుర్మసంపత్ ఎంపిక అయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న సంపత్‌ను కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల,లెక్చరర్స్ అభినందించారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రం లోని 12వ వార్డులో శ్రీ ముసలి కాటమయ్య వద్ద ఆదివారం మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ పట్టణకేంద్రంలో గౌడ కులస్తులు శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాలఉత్సవాల సందర్భంగా మొట్ట మొదటగా శ్రీ ముసలి కాటమయ్య దేవాలయం వద్ద బోనాలతో ప్రదిక్షణలు తీసుకువెళ్లే ఆచారం ఉందన్నారు. ఇందులో భాగంగానే ముసలి కాటమయ్య వద్ద సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్, నాయకులు బొబ్బిళ్ల మురళి, గోశికవినయ్‌కుమార్, ఉష్కాగుల నాగరాజు, వెంకటేశ్, శ్రీశైలం, బొంగు రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా యాదవుల సదరు సమ్మేళనం

- రాజ్యసభ సభ్యులు అనిల్‌యాదవ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం సదరు సమ్మేళనం రాష్ట్ర పండుగ గుర్తించడంతో ఆదివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద సదరు సమ్మేళనాన్ని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. యాదవుల సదరు ఉత్సవం శ్రీకృష్ణుడు గోవులను రక్షించడానికి గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తి గోవులను రక్షించాడని, అప్పటినుంచి సదరు సమ్మేళనం కొనసాగుతుందన్నారు.ఆనాటి నుంచి పశుసంపదను పెంచడంలో, వాటిని పూజించడంలో యాదవులకు ఎవరు సాటిలేరన్నారు.సదరు సమ్మేళనాన్ని హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రమే నిర్వహించే వారని, సదరు సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సదరు ఉత్సవాన్ని రాష్ట్ర పండుగను గుర్తించడంతో పాటు రూ.1.50 కోట్లు కేటాయించారన్నారు.యాదవులు ఒకే వేదిక పైకి రావడం, సుఖసంతోషాలను పంచుకుంటూ, పశు సంపదను పూజించడం, పెంచడం, చేస్తారని దీపావళి పండుగ సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. యాదవులు ఐక్యంగా ఉండి, బీసీలు, ఇతరులు అందరూ ఒకరినొకరు గౌరవించుకొని రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అంబర్‌పేట శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వట్టే జానయ్యయాదవ్, పిల్లి రామరాజు యాదవ్, పృధ్వీరాజ్‌యాదవ్,అందెల లింగం యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్‌యాదవ్, సీరమైన వెంకటేష్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, బెల్లి చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, అవిశెట్టి రమేష్‌యాదవ్, వడిచెర్ల కృష్ణయాదవ్, మధుయాదవ్, కొత్తపల్లి ఆనంద్‌యాదవ్, యాదమల్లయ్య యాదవ్, మర్రి పాండుయాదవ్, రేఖల రమేష్‌యాదవ్, లడ్డుయాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్దఎత్తున యాదవ సంఘాల ప్రజా ప్రతినిధులు, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



చేనేతను కాపాడాలి, సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

చేనేత పరిశ్రమను, ఇతర వృత్తిదారులందర్ని కాపాడుతూ అదే సమయంలో రామన్నపేట ప్రాంతంలో నివాస గృహాలకు సమీపంలో ఆదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను ఇవ్వకుండా రద్దు చేయాలని టీడీపీ రాష్ట్ర నాయకులు రాపోలు నర్సింహ కోరారు.శనివారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ నూతన భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించడానికి చేసిన సందర్భంగా



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత సంఘాలకు ఎన్నికలు పెట్టకుండా వదిలేసిందన్నారు. కొన్ని సంఘాలను పనికట్టుకుని నిర్వీర్యం చేసిందని, 51 ఎంక్వయిరీపేరుతో ఇబ్బంది పెట్టారని, ఆ జీవోను రద్దు చేసి సంఘాలను వాటిని పునరుద్ధరించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో వనం పురుషోత్తం, పద్మశాలిసంఘం పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, తదితరులు ఉన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబసర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఇబ్బందుల్లేకుండా సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం పోచంపల్లి మండలంలోని పోచంపల్లి మున్సిపాలిటీ,నారాయణగిరి, జూలూరు, పెద్దగూడెం, జగత్‌పల్లి, నారాయణగిరి, భీమనపల్లి, రేవనపల్లి, శివారెడ్డి గూడెం, ఇంద్రియాలలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలన్నారు.పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని అధికారులకు సూచించారు.సమగ్ర ఇంటింటిసర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు.సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, ప్రజల నుండి వచ్చిన సందేహాలను



నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సర్వే కొరకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, పట్టాదారి పాస్ పుస్తకం ప్రజలు సహకరించాలని సూచించారు.విధులలో అధికారులు అలసత్వం వహించకుండా సర్వే ని కొనసాగించాలన్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా వదిలి పెట్టొద్దన్నారు.మండలంలోని అయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించారు.రైతులు ధాన్యం 17శాతం తేమ శాతం తక్కువగా ఉండేటట్లు ధాన్యాన్ని ఆరబోసి తాలు మట్టి దుమ్ము లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ధాన్యం కొనుగోలు తీరును పర్యవేక్షణ చేయాలన్నారు రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించి సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడు చేయించి రైస్ మిల్లర్లకు పంపాలన్నారు. రైస్‌మిల్లర్లు ఇబ్బంది పెట్టినట్లయితే రైస్‌మిల్లులను సీజ్ చేస్తామన్నారు.పోచంపల్లి మండలం జగత్‌పల్లి గ్రామంలో రోడ్డు పక్కన కనిపించకుండా చెట్ల మధ్యల బావి ప్రమాదకరంగా ఉండడం వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు వెంటనే ఆ చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, అధికారులు రైతులు పాల్గొన్నారు

నిషేధిత కలర్స్ పట్టివేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం బదురుపేట రోడ్డు, ఆర్‌ఓబి చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న ఎఎస్‌కే,బేకరీపై పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ కోణంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రజనీకర్ మాట్లాడుతూ ఎగ్గిడి సాయి కృష్ణ , తండ్రి కోటయ్య చెందిన ఏ ఎస్ కే బేకరీలో తనిఖీ నిర్వహించగా, నిషేధిత కలర్ మిక్స్ బాటిల్స్ 500 ఎంల్ , 9 సింథటిక్ కలర్స్ సిల్వర్ బాక్సులు లభించా యన్నారు. బేకరీ నిర్వహణకు అనుమతులు లేవని తెలిపారు. కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ఈ తనిఖీలలో పోలీస్ కానిస్టేబులు జయపాల్, నవీన్ పాల్గొన్నారు.

నేడు ఎంపీ కే.లక్ష్మణ్ చౌటుప్పల్‌కు రాక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ నేడు సోమవారం ఉదయం 10:30 కు పట్టణం,జైకేసారంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆపార్టీ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ,చౌటుప్పల్ మండల ప్రధానకార్యదర్శి ఫకీర్ శ్రీనివాస్‌రెడ్డి,లగ్గోని పాండు కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతిశేఖర్,పగిళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి,జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | నవంబర్ 11, 2024 | www.navatelangana.com

కులగణన హర్షనీయం

- విన్నపం పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చికూరి లీలావతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కూలగనన హర్షించదగిన విషయమని విన్నపం పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చికూరి లీలావతి అన్నారు. కులగణనతో బీసీ లో ఉన్న సబ్ కులాలు ఎవరు ఎంత శాతం ఉందనే టటువంటి లెక్క తేలుతుందన్నారు బీసీలో ఉన్న 50 సబ్ కులాల సంఖ్య కూడా తెలుస్తుంది అన్నారు దీంతో బీసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమఫలాల వల్ల కూడా మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అంతే కాకుండా చట్టసభలో వారి సంఖ్యాబలం కూడా పెరగనుంది అన్నారు కులగణన లో అవసరం లేనటువంటి కొన్ని విషయాలను తొలగించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలములోని బండ్లవల్లి, గుండెపురి, వెలిశాల గ్రామాలలో స్పెషల్ కాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ బి.హరిప్రసాద్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోగలరన్నారు. ఏదైనా తప్పులు ఉన్నచో ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వేపై పుకార్లను నమ్మొద్దు



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

సమగ్ర కుటుంబ సర్వేపై పుకార్లను నమ్మొద్దని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బొమ్మలరామారం మండలంలో ఆదివారం ఐలయ్య పర్యటించారు.మర్యాల గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని, ఓపికగా ప్రజల నుంచి సమాచారం సేకరించి ఎవరికీ ఇబ్బంది లేకుండా సర్వే కొనసాగించాలని అధికారులకు సూచించారు. సర్వే వల్ల నష్టం జరుగుతుందని వస్తున్న పుకార్లను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం అవగాహన లేని వాళ్లు ఈ విధంగా వదంతులు సృష్టిస్తున్నారని తెలిపారు.సర్వేలో అధికారులు మీ నుంచి వివరాలను సేకరించేటప్పుడు కేవలం మీరు వెల్లడించిన అంశాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని, వేరే ఏ ఇతర విషయాలు మీ అనుమతి లేకుండా నమోదు చేయరని తెలిపారు. ఎన్యుమరేటర్లు సేకరించే సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని,ప్రజలంతా గమనించి సర్వేకు సహకరించాలని కోరారు.

మంత్రిచే ప్రత్యేక ప్రశంసలు అందుకున్న నంద్యాల భిక్షంరెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తన సొంత నిధులతో అధునాతనమైన హంగులతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఒక ఎకరం భూమిలో రామన్నపేట మండలకేంద్రంలో 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తులలో నిర్మించిన రామన్నపేట వ్యవసాయసహకార సంఘం(పీఏసీఎస్) భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎరువులు, విత్తనాలు నిల్వ చేయడానికి గోదాములు, పైఅంతస్థులో చైర్మెన్,సీఈఓ చాంబర్లు, సేఫ్ లాకర్ రూమ్, మీటింగ్ హాలు, స్టాఫ్ కౌంటర్లు, రైతుల వెయిటింగ్ హాల్ నిర్మించారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండంతస్తులను అన్ని రూములను తిరుగుతూ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ఒక్క రూపాయి నిధులు అడగకుండా సంఘం యొక్క భవనాన్ని నిర్మించడం అభినందనీయమని, భవనంలో అనేక ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. చిత్తశుద్ధితో సంఘం ద్వారా రైతులకు అనేక రకాల సేవలు చేయడం ద్వారానే పరపతి సహకార సంఘం లాభాలను ఆర్జించి, ఇంత మంచి భవనం నిర్మాణానికి అవకాశం కలిగిందని ఆయన తెలిపారు.భిక్షంరెడ్డి నిబద్ధత దీక్ష అభినందనీయమన్నారు.ఆయనతో పాటు కార్యవర్గ సభ్యులు కూడా ఆయనకు అన్ని విధాలుగా సహకారం అందించడం శుభసూచకమన్నారు.డీసీసీబీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మా జిల్లా కార్యాలయాలు కూడా ఈ రకమైన ఆధునిక సౌకర్యాలతో ఇంత మంచి భవనం లేదని, ఇంత మంచి భవనాన్ని రామన్నపేట పీఏసీఎస్ కార్యవర్గం అధ్యక్షులు నంద్యాల భిక్షంరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాస్థాయిలో మా అధికారాలను వినియోగించి గోడౌన్‌కు, సీసీ రోడ్డుకు నిధులు ఇస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. మండల మాజీ ప్రజాప్రతినిధులు రైతులు నంద్యాల భిక్షంరెడ్డిని, కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



మత్స్యకారుల బలోపేతమే లక్ష్యం

- మత్స్యశాఖ ఏడీ సుచరిత

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీని చేపట్టిందని జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుచరిత అన్నారు. ఆదివారం మండలంలోని అక్కంపల్లి జలాశయంలో ఆరు లక్షలు, పుట్టంగండిలో మూడు లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్య కారులను అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్ నాయక్

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదివారం పాలిత్య సురేష్ నాయక్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆవిర్భావ సభ అనంతరం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ మండలం గన్యా నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని పాల్త్య రాములు తండాకు చెందిన పాలిత్య సురేష్ నాయక్ ఎన్నికయ్యారు. టీ ఆర్ జి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దిరావత్ రవి నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ కుర్ర శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన హక్కుల కోసం అనునిత్యం పోరాడతానని జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయం చేస్తానని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అంగిడి ఆంజనేయులు చేయూత

ఆలేరుటౌన్: ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన వల్లెపు పెంటమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా, ఆ వార్డు కాంగ్రెస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు మృతురాలి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పల్లెశ్రీనివాస్,వల్లెపుకుమార్,ఆలేటిపాండు,విజయ్, మల్లేష్, గణేష్, శివకుమార్, నరేష్, విక్రమ్, రంజిత, రాజేష్, పవన్,తదితరులు పాల్గొన్నారు.




వేముల ఎల్లయ్యకు ఘననివాళులు

మునుగోడు: మునుగోడు మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి తండ్రి వేముల ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం దశదిన సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు హాజరై ఎల్లయ్యకు ఘన నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, గంజి మురళీధర్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాసరాని శ్రీను, పగిళ్ల పరమేష్, వేముల రాములు, యాట యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అద్దె బకాయిలు చెల్లించాలని ఎన్నెస్పీ నోటీసులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు గృహాలకు పాత అద్దె బకాయలు చెల్లించాలంటూ అధికారులు శనివారం నోటీసులు జారీ చేశారు. నందికొండ మున్సిపాలిటీ ఏర్పాటు సమయంలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ హామీ మేరకు నాగార్జునసాగర్ లో నివసించే వారికే గృహాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కొన్ని గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఆ సమయంలో ప్రజా ప్రతినిధులు నివాసస్థులు ఎవరూ అద్దె బకాయిలు చెల్లించవలసిన అవసరం లేదంటూ హామీలు ఇచ్చారు. దాంతో కొంతమంది తమ ఇండ్లకు బకాయిలు ఉన్నా కూడా కట్టకుండా రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకున్నారు. మిగిలిన సగం గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాకపోగా ఇప్పుడు మళ్ళీ అద్దె చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వటమేంటని ప్రజలు వాపోతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యి పట్టాలు ఇచ్చిన గృహాలకు కూడా నవంబర్ నెల వరకు అద్దె బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో స్థానిక నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలో అద్దె బకాయిలు ఉన్న నివాసాలకు నోటీసులు ఇచ్చామని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు కూడా తెలియజేశామని తెలిపారు. గతంలో హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు ,రాజకీయ నాయకులూ ఇప్పుడు ఏమి చేస్తారో వేసి చూడాలి.

తాజ్‌పూర్‌లో సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామపంచాయతీలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణనకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాస్ సర్వేను పరిశీలించారు.సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటి యాజమానుల నుండి వాస్తవమైన సమాచారం సర్వే ఫారంలో ఉన్న ప్రశ్నలకు అనుగుణంగా అన్ని వివరాలు జాగ్రత్తగా సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎనిమరేటర్లకు సూచించినట్లు తెలిపారు.తాజ్‌పూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు సర్వే యొక్క ఉద్దేశం,సర్వే ఆవశ్యకత, సర్వే వల్ల భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలు, పథకాల గురించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడంలో ఈ సర్వే కీలకంగా మారుతుందని తెలిపారు. ప్రజలందరూ అపోహలు, అనుమానాలకు తావులేకుండా సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తడకమళ్ల శ్రీధర్

నవతెలంగాణ-చండూరు



మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తడకమళ్ల శ్రీధర్, పట్టణ అధ్యక్షుడిగా తాడిశెట్టి సంతోష్ లను ఆదివారం నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తూ, పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకెళ్తామన్నారు.తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల కార్యదర్శిగా తాడిశెట్టి వెంకన్న, కోశాధికారిగా దాచేపల్లి సంపత్, పట్టణ కార్యదర్శిగా వాసరాంబాబు, కోశాధికారిగా సోమవారపు చంద్రులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, సభ్యులు పాల్గొన్నారు.

పూల నాగయ్య గృహప్రవేశానికి హాజరైన గొంగిడి సునీత దంపతులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. గొంగిడి సునీత దంపతులకు, పూల నాగయ్య దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,సోషల్ మీడియా కన్వీనర్లు బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలనందు జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేలో తమ వివరా లను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్వేచేసే ప్రభుత్వం సూచిం చిన నమూనా ప్రకారం బిఎల్ఓలు ఖచ్చితమైన సమాచారం సేకరించాలని విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు సర్వే పూర్తి చేసిన అనంతరం రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రత భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించారు.జిల్లాలో ఇప్పటికే 310 ఐకెపి కేంద్రాలని ప్రారంభించినట్లు తెలిపారు.సుమారు 3 లక్షల70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. అశోక్ రెడ్డి,తహశీల్దార్ సురిగి. సైదులు, డిప్యూటీ తహసీల్దార్ మౌనిక, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిలక రాజు. నరసయ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రుగొండను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

- దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆదుర్తి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం రవిచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి రమణీయతతో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారని దీంతో ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామని పేర్కొన్నారు. త్వరలో ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రముక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సద్దుల చెరువు మినీట్యాంక్‌బండ్కు నిధులు కేటాయించి నూతనంగా డబుల్ బోట్లను తీసుకొచ్చామని ఇందులో పైన కింద ఒకేసారి 150మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, దేవిరెడ్డి రవిందర్‌రెడ్డి, రాచర్ల కమలాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, ఆకారపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-మునగాల

సమగ్ర కులగణన కుటుంబ సర్వే కు అన్ని గ్రామాల ప్రజలు సహరిం చాలని మండల తహసీల్దార్ వలి గొండ అంజనేయులు సూచించారు. ఆదివారం నర్సింహాపురం, ముకుందాపురం, బరాఖత్ గూడెం, కృష్ణ నగర్ గ్రామాల్లో నిర్వహించే సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వే వలన ఎవరికి ఏలాంటి ఇబ్బందులు వుండవని తెలిపారు. అన్ని వివరాలను ఎన్యూమరేట ర్లకు అందించాలని కోరారు.ఓట రు నమోదుకు స్పెషల్ క్యాంపెయి న్ డే నిర్వహిస్తున్నందున పోలిం గ్ కేంద్రాలను ఆయన తనిఖి చేశా రు.తాహసీల్దారు వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారపరాజు రామారావు, సూపర్వైజర్లు వసంత, శైలజ, ఏన్యుమరేటర్లు, సత్యనా రాయణ, నాగరాజు, శ్వేత, రజిత, బిఎల్వోలు పాల్గొన్నారు.



ఓటర్ నమోదు కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 257 ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని, కుటుంబ సమగ్ర సర్వేను ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9, 10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ భాగంగా ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత సమగ్ర కుటుంబ సర్వే ను ఆయన పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి యజమానులతో సఖ్యతగా ఉండి సమాధానం రాబట్టాలని, ఎన్యుమరేటర్స్ కు ప్రజలు సహకరించాలని అన్నారు. ఆయన వెంట ఏ ఎస్ ఓ గోపి, డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి, ఆర్ ఐ జి రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, బి ఎల్ ఓ నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | నవంబర్ 11, 2024 | www.navatelangana.com

హెల్త్ కార్డుపై కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ పెన్షనర్స్, ఉద్యోగులకు హెల్త్ కార్డుపై కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దేవరకొండ కార్యవర్గ సమావేశం సేవాసదనం భవనంలో తాడిశెట్టి నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పెన్షనర్స్ అందరికి ఒక శాతం పే ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ నందు వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. నాలుగు వాయిదాల డి.ఆ్ మంజూరు చేయాలని, పిఆర్‌సి వెంటనే అమలు చేసి బకాయి నగదుగా చెల్లించాలని, మెడికల్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల గ్రాడ్యూటీ, కమ్యూటేషన్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి మరియు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

'గ్రామీణ పేదలకు న్యాయ సేవలను అందించడమే లక్ష్యం'

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలనే సంకల్పంతోనే న్యాయవాది వృత్తి చేపట్టానని ఉమ్మడి మండలంలోని కొదండాపురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటరమణా చారి అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దశబ్ద కాలంగా వివిధ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినా, శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపకునిగా, సామజిక కార్యకర్తగా సేవలందించి నప్పటికీ, న్యాయ సేవలను పేదలకు అందించాలనే సంకల్పంతో న్యాయ విద్యను పూర్తి చేసి న్యాయవాదిగా బార్ కౌన్సిల్ నుండి సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ ను బిసిఐ ప్రతినిధులనుండి తీసుకోవడంజరిగిందన్నారు. మారుమూల ప్రాంతం నుండి న్యాయవిద్యను అభ్యసించి న్యాయవాదిగా సేవలు అందించబోతున్నందుకు గ్రామస్తులు అభినందించారు.

ఓటు వజ్రాయుధం

- 18 ఏండ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి
- ఓటరు నమోదు ప్రచార కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని రాజ్యాంగ హక్కును పొందాలని రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 9 10 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో శని, ఆదివారాల్లో కొనసాగింది. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు 868 గ్రామపంచాయతీలో, సూర్యాపేట 23 మండలాలు 486 గ్రామపంచాయతీలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు 421గ్రామపంచాయతీలో ప్రచార ఓటరు జాబితా, ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తయిన ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు.

18 సంవత్సరాలు పూర్తయి అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి బిఎల్ఓ లను ఆదేశించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆమె దామరచర్ల మండలం, వాడపల్లిలో ఓటరూ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఇప్పటివరకు ఓటరు జాబితాకు సంబంధించి చేసిన మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు ఎంతవరకు పూర్తయిందని, మాన్యువల్ గా, అలాగే ఆన్లైన్లో ఎంత శాతం పూర్తి చేశారని బిఎల్ఓ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఓటరు జాబితాలో చనిపోయిన,శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలసగింపు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మార్పుచేర్పుల దరఖాస్తు ఫారాలు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి, వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, గ్రామ కార్యదర్శి శేఖర్, తదితరులు ఉన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్‌కు తెలియజేశారు.సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా వివరాల నమోదుకై ఎన్యుమరేటర్ కలెక్టర్ ఇంటికి రాగా కలెక్టర్ తన కుటుంబ పూర్తి వివరాలను ఆధారాలతో సహా ఎన్యుమరేటర్‌కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో అశోకొరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- రైతులు పండించిన పంటలను వెంటనే కోనుగోలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) ఉమ్మడి మండల 8వ మహాసభకు హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా అమలు చేయకపోగా రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ కార్యాలయంలో 13 మందితో మండల కమిటీ నూతన కార్యదర్శిగా కావలి కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్,పార్టీ మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్,చందు నాయక్, చిరంజీవి, దేవయ్య సత్యనారాయణ, రామకృష్ణ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను విజయవంతం చేయండి: కలెక్టర్

నవతెలంగాణ-దామరచర్ల

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆదివారం ఆమె పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ సర్వేతో ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్నిగోప్యంగా ఉంచనున్నట్లు చెప్పారు. అందువలన అందరూ సరైన సమాచారం ఇవ్వాలని కోరారు. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు పూర్తి వివరాలను చెప్పాలని ఆమె అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసి బుక్ లెట్ సహకారం తో సర్వే జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ఫారాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ భద్రతలో సర్వే పూర్తి చేసి ఫారాలు జాగ్రత్తగా ఉంటాయని చెప్పారు. సర్వే ద్వారా సేకరించిన డేటా వివిధ సంక్షేమ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహి ంచేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మూర్తి, తహశీల్దార్ జవాహర్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా కుటుంబ సర్వే

నవతెలంగాణ-చండూరు



మండలంలోని అన్ని గ్రామాల్లో గత రెండు రోజులుగా సమగ్ర కటుంబ సర్వే నిర్వహిస్తున్నారు.ఇంతకు ముందే ఇంటింటికి ఇంటనెంబర్‌తో స్టిక్కర్లను ప్రతి గ్రామ పంచాయితీలోను వేశారు. 56 ప్రధానమైన ప్రశ్నలతో పాటు 19 అనుసంధాన ప్రశ్నలతో మొత్తం 75 ప్రశ్నలతో సర్వే ముమ్మరంగా జరగనుంది.ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతీ కుటుంబానికి ఇండ్లను, కుటుంబ యజమానిని ఇంటి నెంబర్లతో పాటు స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తయింది. 59 మంది ఎన్యుమరేటర్లను ఈ మేరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రంగంలోకి దింపారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలలో ఏనిమేషన్ బ్లాకులు 68, సూపర్వైజర్ 06 అందులో ముఖ్యంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి.. ఈ అంశాలలో ఆ కుటుంబ స్థితిగతులు ఏంటని తెలుసుకునేందుకే ఈ సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. కులం, మతంతో పాటు ఆ కుటుంబం యొక్క సమాజంలో పరిస్థితి ఏ విధంగా ఉంది, కుటుంబ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉంది, ఆ కుటుంబానికి ఏమైనా అప్పులు ఉన్నాయా, అప్పులను ఏ విధంగా తీర్చబోతున్నారు.దీంతో పాటు కుటుంబానికి ఉన్న భూములు ఏంటి, అవి ఏ విధంగా సంక్రమించాయి, కుటుంబం నుంచి ఎవరైనా వలస వెళ్లారా, విదేశాల్లో ఎవరైనా చదువు కుంటున్నారా, విదేశాల్లో ఎవరైనా ఉద్యోగాలు చేస్తున్నారా.. ఇటువంటి పూర్తి సామాజిక అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా తెలంగాణలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, కుటుంబాల స్థితిగతులు ఏంటి, ఏ కులానికి సంబంధించిన వారు ఎంతమంది ఉన్నారు. ఇటువంటి పూర్తి స్థాయి లెక్కలతో సమగ్ర కుటుంబసర్వేను చేపడుతున్నారు.

ఇబ్బందులలో యానిమేటర్లు ...

ప్రభుత్వ టీచర్స్ మధ్యాహ్నం స్కూల్ ముగించుకొని గ్రామాలలో కుటుంబసర్వే కోసం వెళ్తే ప్రజలు తమ ఇండ్లలో ఉండకుండా ఎవరి పనులకు వాళ్లు వెళ్తున్నారని, ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇదేమైనా తమ సర్వేకు సహకరించాలని ఎన్యుమరేటర్లు ప్రజలను కోరుతున్నారు.

వంగపల్లి బైపాస్ వద్ద కేటీఆర్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ఆదివారం, రోడ్డు మార్గంలో వరంగల్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, యాదగిరిగుట్ట బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, చోళ్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడే సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ

నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రజా పోరాటాలే లక్ష్యంగా సమస్యల పరిష్కారమే ముఖ్యంగా సీపీఐ(ఎం) 8వ మండల మహాసభను మండల కేంద్రంలోని మారోజు చంద్రమౌళినగర్ - సూరారం రాములు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చలకాని మల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖలతో మాట్లాడుతూ జిల్లా నుంచి ముఖ్య నాయకులు రానున్నట్లు తెలిపారు. సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్‌అసోసియేషన్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూ.టి.ఎఫ్ భవన్ (బస్ స్టాండ్ దగ్గర) లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడును. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయబడును. ఆరోగ్యశ్రీ కార్డులు వర్తించవు. ఆపరేషన్‌కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యం వారే వారి వాహనంలో ఉచితంగా తీసుకొని పోయి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి.చేశారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్

నవతెలంగాణ-నిడమనూరు

రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన అంకతి సత్యం ను బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. జరుగుతున్న సమగ్ర కుల గణన కు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీటీసీవిశ్వనాథుల రాణి రమేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటి వెంకన్న ,గాయక వాడ లక్ష్మీనారాయణ, పగిళ్ల శివ తుడుమిళ్ళ వెంకటాచారి ,ముక్కు రోజు జ్ఞానేశ్వర చారి ,కొమ్ము గోని శ్రీనివాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు

నవతెలంగాణ-మాడుగులపల్లి



టీఎస్‌యు టి ఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ఆ ధ్వర్యంలో ఆదివారం ఎన్ను కున్నట్లు తెలిపారు. నూతన టిఎస్ యు టి ఎఫ్ అధ్యక్షునిగా కుంచం రాంబాబు జడ్.పి.హెచ్.ఎస్ తోపుచర్ల టీఎస్‌యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా అందే సైదయ్య, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల గజలాపురం ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి,జానిబేగం, కోశాధికారి కె.రాధికా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుగుల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సతీష్ ప్రాథమికోన్నత పాఠశాల చిరుమర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం టీఎస్ యు టి ఎఫ్ లో సభ్యులుగా చేరాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు.ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలంటే మళ్ళీ రెండోసారి ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూతన కార్యవర్గం ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ కృషి చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో ఆనంద్ కుమార్ శ్యామ్ యాదయ్య దానయ్య, జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ,సత్తయ్య వెంకటయ్య, కొట్య జగన్,ఆలీ, మధుసూదన్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్

నవతెలంగాణ-బీబీనగర్



బీఆర్ఎస్ నాయకులకు మంత్రులను కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి లేదని, వారు తమ దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని,లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నుండి తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తే బీఆర్ఎస్ నాయకులు తమ స్థాయిని మరిచి విమర్శించడం సరికాదన్నారు. బీఆర్ఎస్‌లో రైతు విభాగం అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించిన కొలుపుల అమరేందర్ తన స్థాయిని మరిచి మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పదేండ్లపాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఒక నైతికత విలువలతో కూడిన రాజకీయాలను చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందే బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదని విమర్శించారు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గం నిరంతరంగా శ్రమిస్తున్నారని తెలిపారు. భువనగిరిలో 40 ఏండ్ల చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని విమర్శించడం సరికాదని, బీఆర్ఎస్ భువనగిరి నాయకులు తమ పద్ధతిని మార్చుకోకపోతే భవిష్యత్‌లో ప్రజలు,కాంగ్రెస్ నాయకులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు బాలకృష్ణగౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, గోలి నరేందర్‌రెడ్డి, కాసుల ఆంజనేయులుగౌడ్, బద్దం వాసుదేరెడ్డి, పాశం మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి



తాము ఉన్నత స్థానాలను అందుకోవడానికి తోడ్పడిన మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల తమ జీవితంలో మరుపురాని జ్ఞాపకమని 1979 డిప్లమా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో 1979 బ్యాచ్ డిప్లమా సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన కె.అశోక్‌కుమార్, ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సుమారు 40 మంది నాటి విద్యార్థులు హాజరై మరోసారి స్వీయ పరిచయం చేసుకున్నారు. కళాశాలతో తమకున్న అనుబంధాన్ని వారు చదువుకున్న రోజుల్లో తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. కళాశాలలో నాటి అధ్యాపకుల బోధన క్రమశిక్షణతో తమ ఉన్నత శిఖ రాలను అధిరోహించడానికి వివిధ రంగాలలో రాణించడానికి సోపానా లయ్యాయని పేర్కొన్నారు.అధ్యాపకుల రుణము తీర్చుకోలేమని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించే డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ కోఆర్డినేటర్స్‌గా ఎండి అక్రమ్, జి చంద్రమౌళి, డి ఉపేందర్‌రెడ్డి, ఎన్ సత్యానంద్, ఎండి అబ్దుల్లా సమ్ సందన లనప ఎన్నుకున్నారు. జిపిటి మా ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ బాడీ సభ్యులు ఆర్ సురేష్ ఆనంద్, ప్రధానకార్యదర్శి రమావత్ లాలునాయక్, కోఆర్డినేటర్స్‌గా ఎన్నుకోబడిన పైసభ్యులను శాలువాతో, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.

ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్ల సమగ్ర కుటుంబ సర్వే ను నిర్దేశించిన సమయంలో పూర్తిచేసే విధంగా సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు చర్య తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమె అధికారులతో సమగ్ర కుటుంబ సర్వే పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.శని, ఆదివారాలు రెండు రోజులలో సర్వే చేయాల్సిన గృహాలు, చేసిన గృహాలు పర్సెంటజీ లతో సహా ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీ స్థాయిలో గృహాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లు సర్వే బాగా నిర్వహించారని, గ్రామీణ ప్రాంతంలో కొన్ని మండలాలలో తక్కువగా ఉందని, ఈ మండలాలు తప్పనిసరిగా సర్వేను వేగవంతం చేయాలని, సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో నిర్దేశించిన లక్ష్యంలో 25 నుండి 30శాతం కవర్ చేయాలని ఆదేశించారు. అంతేకాక సర్వే నాణ్యతతో ఉండాలని, పూర్తి వివరాలు సేకరించాలని, ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్ల కోసం ప్రజలను బలవంతం చేయవద్దని అన్నారు. ఈ రెండు రోజుల్లో చేసిన సర్వే ,రానున్న వారం రోజుల్లో చేసే సర్వే లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు .ముఖ్యంగా 10 శాతం కన్నా తక్కువ సర్వే చేసిన మండలాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పాఠశాలలో ఉన్న టీచర్ల అందుబాటును దృష్టిలో ఉంచుకొని, ఎన్యుమరేటర్లు అంకితమై పనిచేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్ ,ఆర్డీవో లు ప్రతి రోజు సర్వేపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి సర్వే వేగవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సర్వే ఫారాలలోని అన్ని కాలమ్స్ నింపాలని ఈ విషయంపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఫారాలు తీసుకునేటప్పుడు పరిశీలించి తీసుకోవాలని చెప్పారు.టెలికాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధరి మల్లమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ నకిరేకల్

వీవీఎం పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధరి భద్రయ్య మాతృమూర్తి గంగాధరి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం శాలిగౌరారం మండలం మాధవరం గ్రామంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మధుయాష్కిని కలిసిన బాలచందర్ గౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షులు మధు యాష్కిగౌడ్‌ను ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్‌గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు.

12న, చౌటుప్పల్‌లో ఏఐటీయూసీ జిల్లా సదస్సు

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 12న, చౌటుప్పల్‌లో జరిగే ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా శిబిరాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం రాజపేట మండలకేంద్రంలో జిల్లా స్థాయి శిక్షణా శిబిరాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.కార్మికులకు, సంఘం నాయకులకు చట్టాలపై అవగాహన కలిగించడానికి శిబిరాలు దోహద పడతాయన్నారు.ఈ నెల 12న చౌటుప్పల్ లో జరిగే శిక్షణా శిబిరాలలో అన్ని సంఘాలకు సంబంధించిన సంఘటిత, అసంఘటిత రంగాలకు సంబంధించిన కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య మండల కార్యదర్శి చిగుళ్ల లింగం యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, రక్తకేశవులు, కర్నాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య కోసం డీటీఎఫ్ కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

అంతరాలు లేని నాణ్యమైన విద్య అందరికీ సమానంగా అందేలా శాస్త్రీయ విద్యా విధానాన్ని సాధించడం కోసం డీటీఎఫ్ చేస్తున్న పోరాటాలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో డీటీఎఫ్ నకిరేకల్ జోనల్ శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం తన పని విధానాన్ని మెరుగుపరచుకోవడం కోసం కార్యాలయాల అవసరం చాలా ఉందన్నారు. ఆ సంఘం నూతన కార్యాలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. డీటీఎఫ్ అధికార మాసపత్రిక అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం. గంగాధర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించగా, కంప్యూటర్ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యం.సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి టి.లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బేస్ భాస్కర్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ న్యాయవాది పూజర్ల శంభ య్య, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, డిటిఎఫ్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. విద్యాసాగర్ రెడ్డి, ప్రతినిధులు బివి.రావు, ఆర్ లింగయ్య, ఎండి కుర్షిద్మియా, ఎం.సత్తయ్య, లక్ష్మీనరసింహారెడ్డి, యాకూబ్ అలీ, సైదులు, గోపాల్, జగతి పాల్గొన్నారు.

చేతివృత్తిదారుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి

- చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



చేతివృత్తిదారుల కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇవ్వాలని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ అన్నారు . ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో చేతి వృత్తిదారుల మునుగోడు నియోజకవర్గ స్థాయి సదస్సు కర్నాటి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,చేతివృత్తులను గత పాలక ప్రభుత్వాలు, ఇప్పుడున్న పాలక ప్రభుత్వాలుఎన్నికల ముందుఆదుకుంటామని చెప్పిఇంతవరకు ఆదుకోవడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్నిదుయ్యబట్టారు. చేతివృత్తి దారుల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో వాటా పెంచాలనిఅన్నారు. వృత్తుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించివారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. పూర్వకాలం నుండి కులవృత్తులపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారని, వారికోసం ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించి వృత్తుల భారీగా నిధులు కేటాయించి వృత్తుల ఫెడరేషన్‌ఏర్పాటుచేసి, విధి విధానాలు రూపొందించి వృత్తిరక్షణ, వృత్తిసంక్షేమ కోసంప్రభుత్వాలు పాటుపడాలన్నారు. చేతి వృత్తులు చేసుకునే వారికి ముడి సరుకులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలన్నారు. చేతివృత్తులపై ఆసక్తి ఉన్నవారు ఒకే చోట దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని,వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తిసంఘాల నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సాగర్ల మల్లేష్,వరికుప్పల ముత్యాలు, చిట్టిమల్ల లింగయ్య,యాసరాణి శ్రీను, దొండ వెంకన్న,కొంక రాజయ్య, బురకల అంజయ్య, రామలింగాచారి, నారపాక నరేందర్,పెదగాని నరసింహ,పసుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.